ChimataMusic.com

# ఇది పాట కానే కాదు..

**చిత్రం: తలంబ్రాలు (1986)**

**పాడినవారు: P సుశీల**

**గీతరచయిత: రాజశ్రీ**

**సంగీతం: సత్యం**

---

**పల్లవి:**

ఇది పాట కానే కాదు.. ఏ రాగం నాకు రాదు

ఇది పాట కానే కాదు.. ఏ రాగం నాకు రాదు

వేదన శృతిగా.. రోదన లయగా సాగే గానమిదీ॥

ఆ ఆ ఆ ఆ అ ఆ..

ఇది పాట కానే కాదు.. ఏ రాగం నాకు రాదు

ఇది పాట కానే కాదు.. ఏ రాగం నాకు రాదు॥

**చరణం 1:**

ఒంటరిగా తిరుగాడు లేడినొక మనిషి చూసినాడు..

చెంతకు చేరదీసినాడు॥

అభము శుభము తెలియని లేడి అతనిని నమ్మిందీ..

తన హృదయం పరిచిందీ॥

ఆ తరువాతే తెలిసింది ఆ మనిషి పెద్ద పులనీ.. తను బలియైపోతిననీ॥

ఆ లేడి గుండె కోతా.. నా గాధకు శ్రీకారం..

నే పలికే ప్రతి మాటా.. స్త్రీజాతికి సందేశం!!

ఆ ఆ ఆ ఆ ఆ ఆ..

ఇది పాట కానే కాదు.. ఏ రాగం నాకు రాదు

ఇది పాట కానే కాదు.. ఏ రాగం నాకు రాదు!!

## చరణం 2:

ఇప్పుడుకూడా నయవంచకులు ఇంద్రులు ఉన్నారు..

కామాంధులు ఉన్నారు!!

వారి చేతిలో వందలు వేలు బలి ఔతున్నారు..

అబలలు బలి ఔతున్నారు!!

నిప్పులు చెరిగే ఈ అమానుషం ఆగేదెప్పటికీ?? చల్లారేదెప్పటికీ??

ఆ మంటలారు దాకా.. నా గానమాగిపోదు!!

ఆ రోజు వచ్చు దాకా.. నా గొంతు మూగబోదు!!

ఇది పాట కానే కాదు.. ఏ రాగం నాకు రాదు

ఇది పాట కానే కాదు.. ఏ రాగం నాకు రాదు

వేదన శృతిగా.. రోదన లయగా సాగే గానమిదీ!!

ఆ ఆ ఆ ఆ అ ఆ..

పాట కానే కాదు.. ఏ రాగం నాకు రాదు..

ఇది పాట కానే కాదు.. ఏ రాగం నాకు రాదు!!